# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
## DIRECTORATE OF UNIVERSITY FOREIGN RELATIONS

Kukatpally, Hyderabad – 500 085, Telangana (India).

ACCREDITED BY NAAC A-GRADE

## FN/PIO/CIWG/NRI ADMISSIONS NOTIFICATION (2025-26)

Applications are invited from the eligible Foreign Nationals/Persons of Indian Origin/Children of Indian Workers in Gulf Countries/Non Resident Indian candidates seeking admission into **B.Tech/B.Tech (IDP)/BBA(Data Analytics)/BBA (Regular)/ M.Tech/ M.Sc/MBA/ MCA/ M.Pharmacy /Ph.D** courses for the Academic Year 2025-26. The application form is available in the DUFR office or it can be download from the website or apply through **online application** available on the University website **www.jntuhdufr.com, www.jntuh.ac.in.** The filled in application is to be submitted along with required documents and a DD of **Rs.1000/-** in favour of **"The Registrar, UFR Account, JNTUH", payable at Hyderabad.** For further details **www.jntuhdufr.com, www.jntuh.ac.in.**

**Date: 15.04.2025.**

DIPR R.O. No. : 20-PP/CL-AGENCY/ADVT/1/2025-26, Date:14-04-2025.

**-Sd/-**
**REGISTRAR**

## జేఎన్‌టీయూలో..

సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి బాబా సాహెబ్ ఆలోచనలు దోహద పడతాయని జేఎన్‌టీయూ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్యా పరంగా అంబేడ్కర్ అపూర్వమైన సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ క్రాంతి కుమార్, మాజీ కో-ఆర్డినేటర్ మాధవీలత, అను బంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్‌సెట్‌కు గ్రేటర్ నుంచి 2.24 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రి కల్చర్ అండ్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్- 2025కు గ్రేటర్ హైదరాబాద్ నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. సోమవారంతో రూ.500 ఆలస్య రుసుంతో దరఖాస్తుల గడువు ముగిసింది. సోమవారం వరకు మొత్తం 3,04,920 మంది అభ్యర్థులు ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 2,24,108(73.49 శాతం) మంది అభ్యర్థులు గ్రేటర్ పరిధిలోని వారే కావడం గమనార్హం. ఎప్‌సెట్‌లో ఇంజనీరింగ్ అభ్యర్థులు 76 శాతం మంది, అగ్రికల్చర్ ఫార్మసీ అభ్యర్థులు 44.63 శాతం మంది నగరంలోని పరీక్షా కేంద్రాలనే ఎంచుకున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్షలు, మే 2నుంచి 5వరకు ఇంజనీరింగ్ పరీక్షలు నిర్వహించేందుకు ఎప్‌సెట్ అధికారులు సన్నద్ధమయ్యారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు ఈ నెల 19నుంచి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. కాగా, రూ.2,500 ఆలస్య రుసుంతో ఈ నెల 18వరకు, రూ.5 వేల ఆలస్య రుసుంతో 24వ తేదీవరకు ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.



జేఎన్‌టీయూలో వీసీ టీకేకే రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డీఈ కృష్ణమోహన్‌రావు

# రేపటి నుంచి ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు

**మే 3వరకు జేఎన్‌టీయూ ప్రైవేటు కాలేజీల్లో..**




హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నిజ నిర్ధారణ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలకు జేఎన్‌టీయూ సిద్ధమైంది. బుధవారం నుంచి మే 3 వరకు తనిఖీలు నిర్వహిస్తామని ఇటీవల ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో జరిగిన సమావేశంలో వర్సిటీ ఉన్నతాధికారులు ప్రకటించారు. కాలేజీ యాజమాన్యాల వినతి మేరకు 48 గంటల ముందే తనిఖీలు నిర్వహించబోయే కాలేజీల ప్రిన్సిపాళ్లకు జేఎన్‌టీయూ నుంచి ఈ-మెయిల్స్ ద్వారా సమాచారం అందింది. తొలి రోజు 25 కళాశాలలకు తనిఖీ బృందాలను పంపాల్సి ఉండగా, సుమారు 10 కాలేజీలకు మాత్రమే సమాచారం అందినట్లు తెలిసింది. వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో జరుగుతున్న సాంకేతిక ఉత్సవాలు, వార్షికోత్సవాల కారణంగా ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలకు వెళ్లేందుకు ఆచార్యులు సుముఖత వ్యక్తం చేయలేదని తెలిసింది. ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలకు ఆచార్యుల కొరత విషయమై రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా, వివిధ కార్యక్రమాల్లో ఆచార్యులు బిజీగా ఉన్నారని వెల్లడించారు. అవసరమైతే ఎఫ్ఎఫ్‌సీ తనిఖీల షెడ్యూలును మరో వారం రోజుల పాటు పొడిగిస్తామని స్పష్టం చేశారు.

# *Universities should promote educational values: TG Advisor K Kesava Rao*

## 'SOCIAL EMPOWERMENT WEEK' CONCLUDED AT AMBEDKAR UNIVERSITY

HANS NEWS SERVICE
HYDERABAD




ADVISOR to the Telangana State Government (Public Administration) and former Rajya Sabha member, Dr K Kesava Rao, recalled that the universal education system and the establishment of the university were initiated during his tenure as a minister, with the primary goal of providing skills to unskilled workers. He emphasised that higher education should be accessible to all with high standards and promote educational values. He delivered the chief guest address at the concluding ceremony of the "Social Empowerment Week," organised at Dr BR Ambedkar University on Monday, marking Ambedkar's birth anniversary. Dr K Kesava Rao expressed pride in his involvement in launching universal education 43 years ago and noted the growth of Ambedkar University. He expressed hopes that the university would continue to expand in the coming years, by introducing more technical education courses. He believes that skill-based programmes will not only offer employment opportunities to students but also empower them to become successful entrepreneurs.

During the event, the Vice Chancellor of the university, Professor Ghanta Chakrapani shared that various activities were conducted from April 5 to honor Ambedkar's birth anniversary. He mentioned that, with the support of the State government, plans were in place to enhance the university's infrastructure for the next thirty years, which the government had approved. He acknowledged the increased responsibility, stating, "We have designed these plans to include skill courses in the future. We will sign memoranda of understanding with renowned industrial institutions to train 10,000 students as skilled professionals, every year."

The contractual faculty members of Ambedkar Open University raised their concerns with Dr K Kesava Rao, requesting that he speak to the Chief Minister about their desire to be appointed as permanent employees. He responded positively, assuring them he would bring their concerns to the government's attention. Earlier in the event, two documentaries were screened: "Partners in Progress," collaboration between Ambedkar University and the Telangana Government, and "Abhyaasa Sunhayam," highlighting the success stories of university students. Prizes were given to the winners of cultural and sports competitions.

# అగ్నిమాపక భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**జేఎన్టీయూ హెచ్ ఉప కులపతి ప్రొఫెసర్ డా. టీ. కిషన్ కుమార్ రెడ్డి**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అగ్నిమాపక భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జేఎన్టీయూ హెచ్ ఉప కులపతి ప్రొఫెసర్ డా. టీ. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక సేవల వారోత్సవాలలో భాగంగా సోమవారం కూకట్ పల్లి జేఎన్టీయూ హెచ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టీ. జగన్‌మోహన్ లు పోస్టర్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం , అగ్నిమాపక సిబ్బందిని గౌరవించడమే" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర్ రావు, ఫైర్ స్టేషన్ అధికారులు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, అధ్యాపకులు ఉన్నారు.



జేఎన్టీయూ
హెచ్‌లో
అంబేద్కర్ విగ్రహానికి
నివాళులర్పిస్తున్న
వీసీ కిషన్ కుమార్ రెడ్డి,
రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు,
ఎస్సీ, ఎస్టీ సెల్
కో - ఆర్డినేటర్
మాధవీలత